ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పర్మెలిన్‌తో న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు.

2. భారత్-అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు కొనసాగుతున్నాయని, తుది రూపం దాల్చలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

3. భారత్, కెనడా దేశాల మధ్య ప్రతిపాదిత ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఐదో విడత చర్చలు ఈరోజు ఒట్టావాలో ప్రారంభమవుతాయి.

4. ఉత్తరాఖండ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ , లక్షద్వీప్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**FUR. REV SWISS PREZ ARRIVAL**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పర్మెలిన్‌తో న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చల సందర్భంగా వాణిజ్యం , పెట్టుబడులు, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆవిష్కరణలు, మొబిలిటీ, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలు సహా పలు రంగాలలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకార పురోగతిని నాయకులు సమీక్షించనున్నారు. అంతకుముందు, స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పార్మెలిన్ మూడు రోజుల భారత పర్యటన కోసం ఈ ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు రోడ్డు రవాణా, రహదారుల

శాఖ సహాయ మంత్రి అజయ్ తమ్తా స్వాగతం పలికారు. ఆయనతో పాటు ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంలో సీనియర్ అధికారులు, వ్యాపారవేత్తలు ఉన్నారు. రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలో స్విస్ అధ్యక్షుడికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాగతం పలికారు. త్రివిధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గై పార్మెలిన్ మాట్లాడుతూ... భారత్-స్విట్జర్లాండ్ సంబంధాలు ప్రజాస్వామ్య విలువలు, పరస్పర నమ్మకంపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు.

**బైట్ ... స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పార్మెలిస్**

ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపుతారు. వాణిజ్యం, పెట్టుబడులు, విజ్ఞాన సాంకేతికత, ఆవిష్కరణలు, సంస్కృతి తదితర రంగాలపై ఇరు దేశాల నేతలు సమీక్షిస్తారు. అలాగే, ఈరోజు సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుస్తారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ కూడా స్విస్ అధ్యక్షుడితో సమావేశమవుతారు.

NSD

**SITHARAMAN - INDIA US DEAL**

భారత్-అమెరికా దేశాల మధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని ఇప్పటి వరకు తుది రూపం దాల్చలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 'మునిచ్ లీడర్స్ మీటింగ్'లో మంత్రి మాట్లాడుతూ... ప్రస్తుతం ఇరుదేశాల మధ్య చర్చల ప్రక్రియ కీలక దశకు చేరుకుందని , ఈ ఒప్పందంపై ఎంతో కఠినంగా , లోతుగా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. రెండు దేశాల మధ్య వాణిజ్య సమతుల్యత భారత్ కు ఎంతో అనుకూలంగా ఉందని సీతారామన్ పేర్కొన్నారు. దేశాల మధ్య ఉన్న వ్యత్యాసాలను , అసమానతలను స్పష్టం చేయడానికి చర్చలు ఒక కీలకమైన వేదికగా ఉపయోగపడతాయని ఆర్థిక మంత్రి అభిప్రాయపడ్డారు.

బైట్ ... సీతారామన్, కేంద్ర ఆర్థిక మంత్రి

NSD

**SITHARAMAN ARTICLE**

'వికసిత్ భారత్' సాధనకు ప్రతి సంస్థ ఎదుగుదలకు తోడ్పడే ఆర్థిక వ్యవస్థ అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2017లో వచ్చిన జీఎస్టీ దేశంలో ఏకీకృత పన్ను విధానాన్ని తెచ్చిందని పత్రికా వ్యాసంలో పేర్కొన్నారు. ఆగస్టు నాటికి జీఎస్టీ నమోదులు 15 శాతం పెరిగి కోటి 71 లక్షలకు చేరాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా పన్ను రేట్లను తగ్గించడం , చెల్లింపు ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యంగా 'నెక్స్ట్-జెన్ జీఎస్టీ ' ని తెచ్చినట్లు మంత్రి చెప్పారు. త్వరలోనే తదుపరి దశ సంస్కరణలు జీఎస్టీ కౌన్సిల్ ముందుకు రానున్నాయని , ఇవి ప్రజలకు , వ్యాపారులకు ఎంతో లబ్ధి చేకూరుస్తాయని సీతారామన్ తెలిపారు.

NSD

**JAISHANKAR RUSSIA**

భారత్ భద్రతకు ముప్పు ఎదురైన సందర్భాల్లో రష్యా ఎల్లప్పుడూ అండగా నిలిచిందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 62వ మ్యూనిచ్ సెక్యూరిటీ సదస్సులో మాట్లాడుతూ... ప్రపంచంలోని చాలా దేశాలు సైనిక పాలనకు మద్దతు ఇస్తున్న సమయంలోనూ రష్యాతో భారత సంబంధాలు ఎంతో బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు కేవలం రక్షణ రంగానికే పరిమితం కాకుండా, ఆర్థిక భాగస్వామ్యంగా మారాయని తెలిపారు. సైనిక, అణు, అంతరిక్ష రంగాలతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని చెప్పారు.

**బైట్ ... జైశంకర్, కేంద్ర మంత్రి**

ఇదిలా ఉండగా, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ దురదృష్టకరమని పేర్కొన్న జైశంకర్, ఈ సంక్షోభం తొందరగా ముగియాలని భారత్ కోరుకుంటున్నట్లు తెలిపారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని భారత్ విశ్వసిస్తోందన్నారు. నల్ల సముద్రంలో నౌకల రక్షణ సహా శాంతి స్థాపనకు రష్యా, ఉక్రెయిన్‌లతో భారత్ చర్చలు జరుపుతోందని వెల్లడించారు.

NSD

**RAJNATH - RANI DURGAVATI**

రాణి దుర్గావతి జయంతి సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘనంగా నివాళులర్పించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి రాణి దుర్గావతి అత్యంత ప్రాధాన్యతనిచ్చారని, సుపరిపాలన, దూరదృష్టికి ఆమె పాలన ప్రతీక అని కొనియాడారు. రాణి దుర్గావతి చూపిన సాహసం, చేసిన త్యాగం, ఆదర్శాలు భావితరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని రక్షణ మంత్రి తెలిపారు.

NSD

**JITENDRA SINGH - PENSION ADALAT**

ఈరోజు న్యూఢిల్లీలో 17వ పెన్షన్ అదాలత్‌కు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు , పెన్షన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షత వహిస్తారు. సీనియర్ పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లకు సంబంధించిన చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 897 ఫిర్యాదులను పరిష్కారం కోసం స్వీకరిస్తారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఈ ఏడాది మే 13న నిర్వహించిన 16వ పెన్షన్ అదాలత్ విజయగాథల కరపత్రాలను డాక్టర్ జితేంద్ర సింగ్ ఆవిష్కరిస్తారు. 2017 నుండి ఇప్పటి వరకు నిర్వహించిన 16 విడతల పెన్షన్ అదాలత్‌లలో మొత్తం 28,797 ఫిర్యాదులకు గాను 20,676 ఫిర్యాదులను పరిష్కరించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ అదాలత్ ద్వారా వృద్ధ పెన్షనర్లకు సత్వర న్యాయం లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

NSD

**SONOWAL-CARGO VOYAGE**

అస్సాంలోని డిబ్రూగఢ్ నుండి తొలి అంతర్జాతీయ కార్గో నౌకా ప్రయాణాన్ని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈరోజు ప్రారంభిస్తారు. బోగిబీల్ టెర్మినల్ వద్ద జరిగే ఈ కార్యక్రమంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ వర్చువల్ గా పాల్గొంటారు. ఈ నౌక అస్సాం పెట్రో-కెమికల్స్ నుండి మిథనాల్‌ను తీసుకుని బంగ్లాదేశ్ లోని ఢాకాలోని పాంగావ్ పోర్ట్ కి బయలుదేరుతుంది. బ్రహ్మపుత్ర నదిపై ఉన్న జాతీయ జలమార్గం, ఇండో-బంగ్లాదేశ్ ప్రోటోకాల్ మార్గాన్ని దీనికి వినియోగిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత డిబ్రూగఢ్ నుండి విదేశాలకు కార్గో వెళ్లడం ఇదే ప్రథమం. చరిత్రలో డిబ్రూగఢ్ కీలక నదీ ఓడరేవుగా ఉండేది. ఈ పునరుద్ధరణ ద్వారా ఈశాన్య ప్రాంతంలో అంతర్గత జలమార్గ రవాణా బలోపేతం కానుంది.

NSD

**INDIA - CANADA CEPA**

భారత్, కెనడా దేశాల మధ్య ప్రతిపాదిత ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఐదో విడత చర్చలు ఈరోజు ఒట్టావాలో ప్రారంభమవుతాయి. ఈ ఏడాది చివరి నాటికి ఈ వాణిజ్య ఒప్పందాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా ఇరు దేశాలు ముందుకు వెళ్తున్నాయి. ఐదు రోజుల పాటు సాగే ఈ చర్చలు ఈనెల 9 వరకు కొనసాగుతాయి. ఈ ఏడాది మార్చిలో న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఈ ఒప్పందాన్ని పూర్తి చేయడానికి ఈ ఏడాది చివరి నాటి గడువును నిర్దేశించుకున్నారు. అలాగే ఇంధన, కీలక ఖనిజాల రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సమగ్ర వాణిజ్య విధానం ద్వారా 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 4.65 లక్షల కోట్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2024-25 సంవత్సరంలో భారత్-కెనడా ద్వైపాక్షిక వస్తువుల వాణిజ్యం 8.66 బిలియన్ అమెరికన్ డాలర్లుగా నమోదు కాగా, కెనడాకు భారత్ ఎగుమతులు 4.22 బిలియన్ డాలర్లకు చేరాయి.

NSD

**BHOPAL-YOUTH CONCLAVE**

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని లాల్ పరేడ్ మైదానంలో రేపు సీఎం యూత్ కాంక్లేవ్-2026 నిర్వహిస్తుంది. ఉన్నత విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ 20 వేల మందికి పైగా యువతతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తారు. యువత ప్రతిభ, కొత్త ఆలోచనలు, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ సదస్సులో 17 ప్రభుత్వ శాఖలు, వివిధ సంస్థలు పాల్గొంటున్నాయి. ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, పారిశ్రామికవేత్తగా ఎదుగుదల, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు సంబంధించిన పూర్తి సమాచారం యువతకు లభిస్తుందని తెలిపారు.

NSD

**IMD WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాగల రెండు రోజుల్లో విదర్భ, మహారాష్ట్ర,

ఛత్తీస్‌గఢ్  నుండి నైరుతి రుతుపవనాలు నిష్క్రమించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.        ఉత్తరాఖండ్,  తెలంగాణ,  పశ్చిమ బెంగాల్ , లక్షద్వీప్‌లలో ఈరోజు  ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నాగాలాండ్ ,  మణిపూర్,  మిజోరం, త్రిపురలలో కూడా ఇ    లాంటి పరిస్థితులే ఉంటాయని అంచనా వేసింది. ఇదిలావుండగా , రేపటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**ASIAN GAMES**

జపాన్, ఐచీ-నగోయాలో జరిగిన 2026 ఆసియా క్రీడలలో భారత్ 21 స్వర్ణ, 27 రజత, 37 కాంస్యాలతో మొత్తం 85 పతకాలతో ముగించింది. పతకాల పట్టికలో భారత్ నాల్గవ స్థానంలో నిలిచింది. పురుషుల, మహిళల క్రికెట్, కబడ్డీ, హాకీ విభాగాలలో స్వర్ణ పతకాలను సాధించడం ఈ క్రీడలలో భారత్ సాధించిన ప్రత్యేకత. అలాగే ఆర్చరీలో 9 పతకాలు, బాక్సింగ్‌లో 3 స్వర్ణాలతో సహా ఆరు పతకాలు, రెజ్లింగ్‌లో ఆరు పతకాలను సాధించి భారత్ అద్భుత ప్రదర్శన కనబరిచింది.

NSD

**GAURAV DP-I 05.10.2026**

**REV DAY - NEW SWISS PREZ ARRIVAL**

Prime Minister Narendra Modi is holding bilateral discussions with Swiss President Guy Parmelin in New Delhi. During the talks they will review progress in bilateral cooperation across a wide range of areas, including trade and investment, science, technology and innovation, mobility, culture, and people-to-people contact. The leaders will also exchange views on regional and global developments, including cooperation in multilateral fora. President Parmelin arrived in New Delhi this morning on a three-day state visit to India, accompanied by a high-level delegation comprising senior officials and business leaders. He was received by Minister of State for Road Transport and Highways Ajay Tamta at the airport. The visiting dignitary was accorded a ceremonial welcome at the forecourt of Rashtrapati Bhavan. President Droupadi Murmu and Prime Minister Narendra Modi welcomed the Swiss President. He was given a tri-services guard of honour. Talking to reporters

after the ceremonial welcome, Mr Parmelin said that the visit is an excellent opportunity to emphasise the importance that both Switzerland and India attach to this relationship. He said, the relationship between the two countries is built on shared democratic values, as well as on trust and mutual respect. Swiss President said that his visit is a stepping stone towards further growth, deepening and strengthening of our close, broad and long-standing partnership.

**(Byte - Guy Parmelin)**

External Affairs Minister Dr S Jaishankar today called on President Parmelin. In a social media post, Dr Jaishankar appreciated President Parmelin’s sentiments towards deepening the India-Switzerland partnership, building on the promise of India - EFTA TEPA. He expressed confidence that Mr Parmelin’s meeting with Prime Minister Narendra Modi will further engagement across a wide range of domains. The visiting dignitary paid floral tributes to Mahatma Gandhi at Rajghat. President Parmelin will meet President Droupadi Murmu this evening. President Murmu will also host an official banquet in the honour of her Swiss Counterpart.

**<><>ANUPAM/DIPENDRA/RISHU/1144 HRS**

**GAURAV DP-I 05.10.2026**

**SITHARAMAN - INDIA US DEAL**

Union Finance Minister Nirmala Sitharaman has said that the US-India trade deal negotiations are still ongoing and yet to get finalised. Speaking at the Munich Leaders Meeting in New Delhi today, Mrs Sitharaman said both sides have reached a plateau. She described that the agreement under discussion as a hard and rigorously negotiated one. The Minister said, the trade balance is very much in India's favour. Mrs Sitharman said that negotiations used be to the only platform through which countries could highlight the discrepancies.

**(Byte - Nirmala Sitharaman)**

**<><>DIPENDRA/1046**

**SHUKLA MP- I 05.10.2026**

**SITHARAMAN ARTICLE**

Finance Minister Nirmala Sitharaman has emphasized that India’s ambition to become Viskit Bharat requires an economy in which enterprises of every size can grow, wherever they begin. She added that the Government has worked to create those conditions over the past 12 years. In an article for newspaper, the Finance Minister said that GST’s introduction in 2017

established a common national framework for indirect taxation. She highlighted that next-gen GST carries that effort forward, drawing on nine years of implementation and the experience of taxpayers and states. The Finance Minister noted that GST registrations across central and state jurisdictions were about 17.1 million at the end of August up by nearly 15 per cent from a year earlier. She also said that under the vision of Prime Minister Narendra Modi, next-gen GST was conceived with two connected purposes that were to reduce and rationalise rates and to make compliance easier. She stated that the next phase of process reforms will come before the GST Council shortly and added that these efforts seek to give household relief, businesses greater certainty and taxpayers a system in which they can fulfil their obligations without difficulty.

**SAMARTH/0713**

**SONOWAL-CARGO VOYAGE**

Union Minister for Ports, Shipping and Waterways Sarbananda Sonowal will flag off the first international cargo voyage from Dibrugarh, Assam, today. Assam Chief Minister Himanta Biswa Sarma will also virtually attend the ceremony, which is scheduled for 11 AM at the Bogibeel Terminal. This maiden voyage will carry methanol from Assam Petro-Chemicals Limited, departing Bogibeel for Pangaon Port in Dhaka, Bangladesh. The shipment will utilize National Waterway-2 on the Brahmaputra and the Indo-Bangladesh Protocol Route. This marks the first cargo consignment to sail from Dibrugarh to a foreign port since Independence, signifying a major step in reviving Assam's river trade and strengthening inland waterway connectivity in the Northeast. Historically, Dibrugarh served as a key river port before Independence, connecting Upper Assam to global markets via the Brahmaputra. This event re-establishes that crucial link, underscoring the government's commitment to developing inland waterways as a cheaper, greener, and more efficient transport mode for the Northeast.

**CB/BAIG/PIB/ANI/0400**

**SHUKLA MP-I 05.10.2026**

**JITENDRA SINGH - PENSION ADALAT**

Minister of Personnel, Public Grievances and Pensions, Dr. Jitendra Singh will chair the 17th Pension Adalat in New Delhi today. Ministry of Personnel, Public Grievances and Pensions informed that 897 long-pending grievances of super-senior pensioners and family pensioners to be taken up for redressal. The ministry said, Dr. Singh will release flyers highlighting the

success stories of the 16th Pension Adalat which was held on 13th May of this year. A booklet containing Frequently Asked Questions on issues concerning family pensioners will also be released during the occasion. The Ministry noted that the Pension Adalats have resolved 20 thousand 676 out of a total of 28 thousand 797 grievances on the spot across its previous 16 editions, since its inception in 2017, retaining a success rate of 71.79 per cent.

**CB/ABHINAV/VISHNU/0418**

**SHUKLA MP-II 05.10.2026**

**INDIA - CANADA CEPA**

India and Canada will kick off the fifth round of negotiations for their proposed Comprehensive Economic Partnership Agreement (CEPA) in Ottawa today, as both sides aim to conclude the trade pact by the end of 2026. The five-day negotiations will continue till 9th of this month. The previous round concluded in New Delhi on 18th of last month, with officials now pushing for faster progress towards a final agreement.

In March this year, Prime Minister Narendra Modi and his Canadian counterpart Mark Carney set a year-end target to complete the negotiations for the CEPA between the two countries and agreed to deepen bilateral collaboration in the energy and critical mineral sectors during their meeting in New Delhi. According to the joint statement issued after their summit, the leaders expressed confidence that a comprehensive trade framework would serve as a durable economic anchor for the partnership and support the shared aspiration of expanding bilateral trade to 4.65 lakh crore rupees by 2030. India-Canada bilateral trade in goods stood at 8.66 billion US dollars in 2024-25, while India's exports to the country touched 4.22 billion US dollars.

**CB/RUPESH/IANS/0427**

**SHUKLA MP-I 05.10.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal today. IMD said that conditions are likely to become favourable for further withdrawal of southwest monsoon from most parts of Marathwada and Vidarbha, and some more parts of Maharashtra and Chhattisgarh during the next two days. The Weather Agency predicted thunderstorms accompanied by lightning and gusty winds over Uttarakhand, Telangana, Sub Himalayan West Bengal and

Lakshadweep for the day. Similar weather conditions are also expected over Nagaland, Manipur, Mizoram and Tripura today. Meanwhile strong surface winds are expected over Andhra Pradesh till tomorrow.

**SAMARTH/0636**

**SHUKLA MP-I 05.10.2026**

**RAJNATH - RANI DURGAVATI**

Defence Minister Rajnath Singh has paid tributes to Rani Durgavati, on her birth anniversary today. In a social media post, Mr Singh said that Rani Durgavati accorded the highest priority to the welfare of her subjects and the prosperity of the state, while promoting endeavors for the public good. He added that the reign of Rani Durgavati was inspired by a spirit of benevolence toward the people, farsightedness, and good governance. The Defence Minister emphasized that the courage, sacrifice, and ideals of Rani Durgavati will forever continue to inspire generations to come.

**SAMARTH/0746**

**GAURAV::SUSHMA DP-I 05.10.2026**
**BHOPAL-YOUTH CONCLAVE**

In Madhya Pradesh, CM Youth Conclave-2026 will be held at Lal Parade Ground in Bhopal on October 6. The conclave is being organised by the Higher Education Department. Chief Minister Dr. Mohan Yadav will interact directly with more than 20,000 young people at the event. The main focus of the programme will be on promoting the talent, new ideas, skills and employment opportunities of young people. Seventeen government departments and various organisations will take part in the conclave. Young people will get information about employment, skill development, self-employment, entrepreneurship, innovation and research. More than 80 exhibition stalls will also showcase activities and new projects by universities, government departments and startups. Special focus will be given to emerging technologies such as AI, robotics, drones, semiconductors, renewable energy and electric vehicles.
**Abhinav Goel/Bhopal/MAIL/0937**

**SHUKLA MP-II 05.10.2026**
**ASIAN GAMES**

India concluded its campaign at the 2026 Asian Games in Aichi-Nagoya with 85 medals, including 21 gold, 27 silver and 37 bronze, finishing fourth in the overall standings. India's 2026 Asian Games campaign produced a series of landmark achievements across disciplines. The defining feature of India's campaign was its clean sweep of gold medals in men's and women's cricket, kabaddi and hockey. The Aichi-Nagoya Asian Games conclude yesterday, bringing more than two weeks of exciting sporting action to an end.

In cricket, India retained both titles. The women's team defeated Sri Lanka by 147 runs in the final, while the men's team overcame Pakistan by 19 runs to complete the golden double.

Kabaddi also produced a clean sweep. The women's team defeated Iran 37-34 to successfully defend its title, while the men came from behind to beat Iran 40-34.

Hockey also completed the sweep. The Indian women ended a 44-year wait for an Asian Games medal by defeating China 1-0, with Lalremsiami scoring the decisive goal in the 10th minute. It was India's first women's hockey gold at the Asian Games since 1982.

The men's team defeated Malaysia 5-1 to retain its title and claim India's fifth men's hockey gold, following triumphs in 1966, 1998, 2014 and 2022.

It was also the first time India's men's and women's hockey teams won gold at the same Asian Games. Both teams secured qualification for the Los Angeles 2028 Olympics.

Archery was one of India's most successful disciplines, producing nine medals - five gold, two silver and two bronze.

Boxing produced India's best Asian Games campaign in terms of gold medals, with three gold and three bronze medals.

Indian wrestlers won six medals - two gold, two silver and two bronze, making it the country's best Asian Games wrestling tally since Jakarta 1962.

**NET/0710**